క్లుప్తంగా

పర్వతం అశోక్‌కు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న పర్వతం అశోక్

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణానికి చెందిన పర్వతం అశోక్‌కు పాండిచ్చేరి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వర్చువల్ ఇనిస్టిట్యూట్ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అనేక మందికి స్వయం ఉపాధి కల్పిస్తున్నందుకుగాను డాక్టరేట్ లభించినట్లు శనివారం తెలిపారు. పాండిచ్చేరిలో ప్రొఫెసర్ డాక్టర్ రంగరాజన్ జే, మద్రాస్ హైకోర్టు ఆఫ్ జురిడిక్షన్ జడ్జి డాక్టర్ ఎస్.సిద్ధార్థన్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా అశోక్‌కు మహేదేవ ఇన్‌ఫ్రాడెవలపర్స్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

సీఆర్‌ఈడీఏఐ నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన బండారు ప్రసాద్‌ను సన్మానిస్తున్న రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

నల్లగొండ : పట్టణంలో సీఆర్‌ఈడీఏఐ (కాన్ఫిడేరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఆఫ్ ఇండియా) చాప్టర్ జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో చాప్టర్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బండారు ప్రసాద్, ప్రెసిడెంట్‌గా బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఆమంచి రాజలింగం, వైస్ ప్రెసిడెంట్స్ కొలను రాజేందర్‌రెడ్డి, ఏచూరి భాస్కర్, పున్న పవన్‌కుమార్, సముద్రాల శ్రీనివాస్‌రావు, ట్రెజరర్ నాంపల్లి మనోహర్, ఆర్గనైజింగ్ సెక్రటరి దిండిగళ్ల రమేష్, జాయింట్ సెక్రెటరీలుగా ఆవుల శ్రీనివాస్, గంజి రమేష్‌కుమార్, మండడి వెంకట్‌రెడ్డి, బొడ్డుపల్లి సతీష్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా జగదీష్, గుడిపాటి పృథ్వీ, భూపాల్‌రెడ్డి, తరాల బలరాంయాదవ్, మేకల యాదన్నయాదవ్, జానయ్య చిన్నాల, వంగాల అనిల్‌రెడ్డి, కర్నాటి విష్ణు, అయితగోని సైదులు, రేగట్టె శివరాంరెడ్డి, అలుగుబెల్లి కిరణ్‌రెడ్డి, మామిడాల రామారావు, సూరం సోమిరెడ్డి, స్వామి, తేలుకుంట్ల శ్రీనివాస్, కొండూరు శంకర్‌గౌడ్, అడ్వైజర్లుగా వేనేపల్లి లక్ష్మణ్‌రావు, మొహమ్మద్ బషీరుద్దీన్, దూదిపాల వెంకట్‌రెడ్డి, అల్లి మల్లికార్జున్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

బధిర ఉద్యోగ సంఘం ఎన్నిక

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో తెలంగాణ దివ్యాంగ బధిర ఉద్యోగుల సంఘం జోన్–5 కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వి.లక్ష్మయ్య (యాదాద్రి భువనగిరి) అసోసియేట్ అధ్యక్షుడిగా కె.రాంరెడ్డి (నల్లగొండ), ఉపాధ్యక్షుడిగా ఎన్.భగవంతరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.స్వర్ణమణి (నల్లగొండ), సహాయ కార్యదర్శిగా పి.వినోద (భువనగిరి), కోశాధికారిగా వి.లింగయ్య (నల్లగొండ) ఎన్నికయ్యారు. అదే విధంగా కార్యవర్గ సభ్యులుగా పి.ప్రమీల, జి.శ్రీనివాసరెడ్డి, ఎల్.మధుసూదన్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

జ్యోతిబసుకు ఘన నివాళి

నార్కట్‌పల్లి : మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో పశ్చిమబెంగాల్ మాజీ సీఎం జ్యోతిబసు 109వజయంతిని శనివారం సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పూలమాల వేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కల్లూరి యాదగిరి, పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, దండు నాగరాజు, దండు శంకర్, మాదగోని సైదులు, కల్లూరి యాదమ్మ, ఉషమ్మ, రేణుక ఉన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

మర్రిగూడ : మండల కేంద్రంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం అధిక తరుగు తీశారని నిలదీస్తూ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోని తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

నకిరేకల్ : పట్టణంలో ఆదివారం నిర్వహించే శ్రీకాళికామాతా బోనాల సందర్భంగా శనివారం అమ్మవారి ఉత్సవ విగ్రహాలను వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపును స్థానిక శివాలయం నుంచి పట్టణంలో పురవీధుల గుండా నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి వడిబియ్యం పోశారు. ఈ వేడుకల్లో 4, 13వ వార్డుల కౌన్సిలర్లు గాజుల సుకన్యశ్రీనివాస్, పోతుల సునీతరవి, ఆలయ అధ్యక్షుడు యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, కందాల లక్ష్మీనారాయణరెడి పాల్గొన్నారు.

చెక్కు అందజేత

మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని తానేదారుపల్లికి చెందిన సిరగోని అఖిల్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.26వేల చెక్కును శనివారం దళితబంధు జిల్లా డైరెక్టర్ లపంగి నర్సింహ అందజేశారు.

మహానేత 'వైఎస్సార్' సేవలు మరువలేనివి

రామగిరి(నల్లగొండ): దివంగత మాజీ సీఎం వైఎస్సార్ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్ అన్నారు. తిప్పర్తి మండలంలోని సిలార్‌మియాగూడెంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం గొప్ప పథకాలను ప్రవేశపెట్టిన్న మహానాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చింతరెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లోడంగి వెంకటేశ్వర్లు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌టీపీ నాయకులు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు పర్వతం వేణు, ఇస్రం శ్రీనివాస్, విజయ్, కృష్ణయ్య, కృష్ణ, రజనీకాంత్ పాల్గొన్నారు.

ఇడుపులపాయలో వైఎస్‌కు నివాళి..

నల్లగొండ నియోజకవర్గానికి చెందిన పలువురు వైఎస్సార్ అభిమానులు వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయకు వెళ్లి శనివారం వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మేడిశెట్టి యాదయ్య, జూకూరి రమేష్, వనపర్తి శ్రీరాములు, కిన్నెర అంజి, రాములు ఉన్నారు.

చిట్యాల : దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం మండలంలో కాంగ్రెస్ పార్టీ, వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేకూర్చాయన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని వెలిమినేడులో వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్ రెముడాల లింగస్వామి, జమాల శ్రీనివాసరెడ్డి, జంపాల వెంకన్న, కందాటి రమేష్‌రెడ్డి, పాల శివకుమార్, రవినాయక్, వైఎస్సార్‌టీపీ చిట్యాల, రామన్నపేట, నార్కట్‌పల్లి మండలాల అధ్యక్షులు పల్లె రాజేందర్‌గౌడ్, మేడబోయిన వెంకటేశ్వరయాదవ్, బాసని నర్సింహ, పోకల దామోదర్, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి అబ్రహ్మం, నాగంపల్లి కిశోర్, శ్రీనాథ్, జావిద్, శ్రీనివాస్, పెంటయ్య ఉన్నారు.



నకిరేకల్ : వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దైద రవీందర్ తదితరులు

నకిరేకల్ : పట్టణంలో దివంగత సీఎం వైఎస్సార్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ నేత దైద రవీందర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గార్లపాటి రవీందర్‌రెడ్డి, కంపాసాటి శ్రీనివాస్, నామిరెడ్డి కృష్ణారెడ్డి, దైద స్వప్న, దేవిక తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో..

పట్టణంలో వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్ము శోభ పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పన్నాల రాఘవరెడ్డి, యాస కరుణాకర్‌రెడ్డి, బొప్పని యాదగిరి, పల్‌రెడ్డి ఉపేందర్‌రెడ్డి, యానాల శ్రీనివాస్‌రెడ్డి, కందాల వెంకట్‌రెడ్డి, వేణు, నాగరాజు, నాగయ్య, అంజమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో దివంగత నేత మాజీ సీఎం వైఎస్సార్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, మండలంలోని అమ్మనబోలులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సమాద్, లింగయ్య, రాములు, వెంకటచారి, వెంకన్న, శేఖర్, ఆంజమ్మ పాల్గొన్నారు. అమ్మనబోలులో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి దేవసాని పాపయ్య, మండల అధ్యక్షుడు నర్సింహ ఉన్నారు.

మునుగోడు : రాష్ట్రంలోని బగుడు, బలహీన వర్గాల అభ్యున్నతికి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు మరవలేనివని కాంగ్రెస్ నాయకుడు నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం దివంగత సీఎం వైఎస్‌ఆర్ 74వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహ, చెన్నారెడ్డి, యాదయ్య నర్సింహ, సూర్యప్రకాష్, అనిల్, దినేష్ పాల్గొన్నారు.



రామగిరి : తిప్పర్తి మండలం సిలార్‌మియాగూడెంలో..



చిట్యాలలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నల్లగొండ టూటౌన్ : ఇడుపులపాయలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అభిమానులు



నల్లగొండ టూటౌన్ : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు



నార్కట్‌పల్లి : వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మునుగోడు : రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ) : బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకుసాగుతున్నాయని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం తిప్పర్తి మండలంలోని తిప్పలమ్మగూడెం, ఇండ్లూరు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పాశం రాంరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. మండలంలోని తిప్పలమ్మగూడెంలో రూ.17.50లక్షలతో సీసీరోడ్డు, రూ.40లక్షలతో కల్వర్టు నిర్మాణం, ఇండ్లూరు గ్రామం నుంచి చందనపల్లి వరకు రూ.4.34కోట్లతో బీటీ రోడ్డు రెన్యూవల్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇండ్లూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని గ్రామాల్లో రోడ్లు, తాగు, సాగు నీరు, విద్యుత్‌కు అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి కుటుంబంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ లబ్ధిదారులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మీ లింగారావు, వైస్‌ఎంపీపీ ఏనుగు వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు రొట్టెల రమేష్, మార్త శ్రీదేవిసైదులు, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ముత్తినేని శ్యాంసుదర్, వనపర్తి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



బీటీ రెన్యూవల్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాంరెడ్డి

పాల్వాయి స్రవంతి బీఆర్‌ఎస్ పార్టీ కోవర్టు

చండూరు : కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పాల్వాయి స్రవంతి పార్టీలో కొనసాగుతూ బీఆర్‌ఎస్ పార్టీకి కోవర్టుగా పనిచేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను కోవర్టులు అని ఆమె వ్యాఖ్యానించడం గురిగింజ సామెత మాదిరిగా ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోడి గిరిబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలతో స్రవంతి 6సంవత్సరాలు పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారని, 2018 ఎన్నికలతో పాటు, ఉపఎన్నికల్లో ఇతర పార్టీల నుంచి రూ.కోట్లు తీసుకున్నారని ఆరోపించారు. సమావేశంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వడ్డగోని భాస్కర్, నాయకులు కల్లెట్ల మారయ్య, వంగూరి యాదయ్య, కటికం శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, శేఖర్, రఫీ తదితరులు ఉన్నారు.

బీసీలపై కక్ష సాధింపు మానుకోవాలి

మునుగోడు : కాంగ్రెస్ పార్టీలో ఎదుగుతున్న బీసీ నాయకులపై ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం వెంటనే మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను నాతో పాటు ఇతర మండలాల అధ్యక్షులు ఎంతో కాలంగా పార్టీ కోసం పనిచేసినందునే తమకు మండల అధ్యక్ష పదవులు ఇచ్చారని, దానిని గుర్తించకుండా తనవర్గీయులకు పదవులు దక్కలేదనే అక్కసుతో గాంధీభవన్ వద్ద రాధాంతం చేయడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, ముచ్చపోతుల నర్సింహ, గట్టుప్పల్ మండల అధ్యక్షుడు చెరుపల్లి సత్యనారాయణ, బొమ్మగొని అనిల్ గౌడ్, చందు, సూర్యప్రకాష్, ప్రదీప్‌రెడ్డి ఉన్నారు.



చండూరు : మాట్లాడుతున్న కోడి గిరిబాబు

రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటించడం సిగ్గుచేటు

నల్లగొండ టౌన్ : తెలంగాణ విభజన హామీలను అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని నరేంద్రమోదీ పర్యటించడం సిగ్గుచేటని డీవైఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ అన్నారు. శనివారం వరంగల్‌లో ప్రధాని మోదీ పర్యటనకు వ్యతిరేకంగా స్థానిక దొడ్డి కొమురయ్య భవన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాజీపేటలో ఏర్పాటు చేస్తానన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించారని అన్నారు. కార్యక్రమంలో పుల్లెంల శ్రీకర్, యాదగిరి, మన్నెం భిక్షం, కందుల అశోక్, నాంపల్లి నాగయ్య, సాయి, శ్రవణ్ పాల్గొన్నారు.

10న ధర్నాను విజయవంతం చేయాలి

నకిరేకల్ : ఐసీడీఎస్ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని, అంగన్‌వాడీ ఉద్యోగులకు వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 10న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పోడిచెటి నాగమణి కోరారు. శనివారం పట్టణంలో నిర్వహించిన అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు 10న నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని కోరారు.

మాలల యుద్ధభేరి సభను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్ : మాలల యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన మాలల యుద్ధ భేరి సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 13న నిర్వహించే సభకు మాలలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సీఎం దళితుల సమగ్ర అభివృద్ధికి తీసుకొచ్చిన దళిత బంధు పథకం మొదటి విడతలో మాలలకు అన్యాయం జరిగిందని, రెండో విడతలోనైనా మాలలకు 50శాతానికి తగ్గకుండా దళిత బంధు యూనిట్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మాలలకు 10అసెంబ్లీ, 2పార్లమెంట్ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు గడియారం సెంటర్ నుంచి అంబేద్కర్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించి బీఆర్ అంబేద్కర్, ఇటీవల మరణించిన గాయకుడు సాయిచంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ లకుమాల్ల మధుబాబు, బూర్గుల వెంకటేశ్వర్లు, గోకోజు రమేష్, లింగస్వామి, మన్నె శ్రీధర్‌రావు, ఇందిర, నాగరాజు, కృష్ణమూర్తి, రాజు, సత్యనారాయణ, సావిత్రి, రమణ, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించి పీఆర్‌సీ కమిషన్‌ను త్వరగా వేయాలని పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశాడు. శనివారం స్థానిక పెన్షనర్ భవన్‌లో జరిగిన నల్లగొండ యూనిట్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మదినం జరుపుకుంటున్న పలువురు పెన్షనర్లను సన్మానించారు. కార్యక్రమంలో బి.మోహన్‌రావు, రామలింగం, ఆంజనేయులు, గజవెల్లి సత్యం, కార్యదర్శి యాద వాసుదేవ్, జెల్ల పుల్లయ్య, సుధాకర్, రఘునాథం, రమేష్, హుస్సేన్, చక్రపాణి, హుస్సేన్, రవిప్రసాద్, శంకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, యాదగిరి, ఆజం అలీ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

టీఎస్‌జీఓ నాయకుల వినతి

నల్లగొండ టౌన్ : 2004కు ముందు వచ్చిన నోటిఫికేషన్‌తో అర్హత సాధించి ఆ తర్వాత ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం కొనసాగించేందుకు అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని కోరుతూ శనివారం ఉపాధ్యాయులు టీఎస్‌జీఓ భవన్‌లో టీఎస్‌జీఓ ప్రతినిధులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎస్‌జీఓ జిల్లా కార్యదర్శి కాంచనపల్లి కిరణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు లక్ష్మయ్య, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

కనగల్ : మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్‌ఐ నగ్రా అంతిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డు వద్ద డ్రంకెన్ డ్రైవ్ టెస్టులను నిర్వహించి పలు వాహనదారులకు జరిమానా విధించారు.ఆయన వెంట సిబ్బంది వాహీద్, రవీందర్‌రెడ్డి, రషీద్ ఉన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్ : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ఎరసానిగూడెం సర్పంచ్ సిలిగిరెడ్డి వినోదశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో లేబర్ ఆఫీస్, కామన్ సర్వీస్‌సెంటర్ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో చేపట్టిన హెల్త్ క్యాంపును ఆమె ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో సీఎస్‌సీ హెల్త్‌కేర్ వైద్యుడు పవన్, జిల్లా కోఆర్డినేటర్ చిరుమర్తి శీనయ్య, జిల్లా క్యాంపు కోఆర్డినేటర్ బండారు శంకరయ్య, మక్కపల్లి మధు, సత్యనారాయణచారి, రాజు, శేఖర్, శిరీష ఉన్నారు.

గొర్రెలను పంపిణీ చేయాలి

మర్రిగూడ : నియోజకవర్గంలో గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని గొల్లకురుమ డోలుదెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మల్ల యాదయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. సోమవారం మునుగోడులో నిర్వహించే ధర్నాకు గొల్లకురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మోదీ సభకు తరలివెళ్లిన బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : వరంగల్‌లో నిర్వహించిన ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభకు జిల్లా నుంచి బీజేపీ నాయకులు శనివారం తరలివెళ్లారు. జిల్లా కేంద్రం నుంచి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, నాయకుడు నాగం వర్షిత్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో వెళ్లారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ : పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఆదివారం ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. రిజిస్ట్రేషన్ ఆఫీస్, మున్సిపాలిటీ ఆఫీస్, బస్టాండ్, కోర్టు, డాక్టర్స్‌కాలనీ, అన్సారీ కాలనీ ఏరియాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

మర్రిగూడ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం మూడోరోజు కొనసాగింది. సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వట్టిపల్లి, ఊరిపక్క లింగయ్య, మంజుల, హనుమంతు, పోలెపల్లి రాములు, రమేష్, మంజుల, సునీత, లచ్చయ్య, వెంకటేష్, ముత్తయ్య, ముత్తమ్మ పాల్గొన్నారు.

శాలిగౌరారం : గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వేతనాలను పెంచి ఆదుకోవాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం సమ్మె చేస్తున్న కార్మికులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కూరాకుల యాదగిరి, పడాల రమేష్, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె శనివారం మూడోరోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సత్తి, లింగల రాములు, శ్రవణ్‌కుమార్, చల్ల సతీష్, సమాద్, కొండ వెంకటయ్య, నర్సింహ, షకీల్, ఎల్లయ్య ఉన్నారు.

కనగల్ : గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు జిల్లా విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించి, బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలను వెనక్కుతీసుకోవాలి..

కార్మికుల పట్ల ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కంచర్ల జీపీ కార్మికుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కు తీసుకోకపోతే నియోజకవర్గం వ్యాప్తంగా శవయాత్రలను నిర్వహిస్తామని హెచ్చరించారు. సమ్మె కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా విజయ్, కొంగల నర్సింహ, చిత్రం శివ, జంగాల సురేష్, పుష్ప, వెంకన్న, ఎల్లమ్మ, మంజుల, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అందించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు చంద్రమౌళి మాట్లాడారు. కార్యక్రమంలో నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటమ్మ, రవితేజ, పార్వతమ్మ, సులోచన, ఈరమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల ర్యాలీ

కేతేపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం మూడో రోజుకు చేరుకుంది. మూడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ కార్మికులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. సమ్మెకు సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమళ్ల సుధీర్ సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్మికులు గండమళ్ల ఆశీర్వాదం, ఏడాకులు కోటయ్య, ఉపేంద్రచారి, మాందాసు సైదులు, జ్యోతి, శోభ తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు భయపడేదిలేదు

నల్లగొండ రూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా వారి పట్ల అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఆ బెదిరింపులకు భయపడేదిలేదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్దతుగా ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సత్యనారాయణ, రాములు, ఎల్లేష్, యాదగిరి, భద్రయ్య, రాములు, సమీన, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడలో సమ్మె చేస్తున్న కార్మికులు



నల్లగొండ రూరల్ : మాట్లాడుతున్న వీరారెడ్డి

నల్లగొండ టౌన్ : న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 3రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులపై ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బెదిరింపులకు పాల్పడటం అన్యాయమని, ఆయన బెదిరింపులకు బయపడే ప్రసక్తేలేదని గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ చిన్నపాక లక్ష్మీనారాయణ, సీఐటీయూ పట్టణ సమన్వయ కమిటీ కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య శనివారం ఒక ప్రకటనలో అన్నారు. కార్మికుల పట్ల అనుచితంగా వ్యవహరించిన ఎమ్మెల్యే వెంటనే మాటలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్మికులపై వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

రామగిరి(నల్లగొండ) : గ్రామపంచాయతీ కార్మికులపై ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ నాయకులు కోరారు. శనివారం తిప్పర్తి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని, లేకుంటే పారిశుద్ధ్యం కుంటుపడుతుందని, ప్రభుత్వం పారిశుద్ధ్యం కార్మికులకు తగిన పారితోషకం ఇస్తుందని, పనితీరు సరిగ్గాలేని వారిని విధుల నుంచి తొలగించాలన్నారు. ఈ వ్యాఖ్యలను సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్ ఖండించారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

మునుగోడు : మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో భాగంగా మూడో రోజు అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఆయన మద్దతు పలికి మాట్లాడారు. కార్యక్రమంలో కార్మికులు రెడ్డిమల్ల యాదగిరి, లక్ష్మయ్య, పందుల నర్సింహ, పెద్దమ్మ, లింగయ్య, శంకరయ్య, రాజీవ్, అండాలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



కనగల్ : నగదు అందజేస్తున్న రామరాజు

కనగల్ : మండల పరిధిలోని పర్వతగిరి గ్రామంలో యాదవుల కులదైవమైన గంగదేవమ్మ ఆలయ నిర్మాణానికి ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు రూ.1,00,116నగదును ఆ కులస్తులకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరెకంటి నాగరాజు, జినుకుంట్ల జయశంకర్‌గౌడ్, నగేష్‌గౌడ్, సైదులుగౌడ్, సైదులు, రామచంద్రు, యాదగిరి, వెంకన్న, సైదులు, నాగరాజు, జాని ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ రూరల్ : మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన బొక్కతోల్ల మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బీఆర్‌ఎస్ నాయకుడు పిల్లి రామరాజు ఆమె మృతదేహాన్ని సందర్శించి కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని 4వ వార్డుకు చెందిన అన్నపూర్తి పెద్దముత్తయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. దీంతో ఆయన మృతదేహానికి ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

చోరీకి గురైన ఆటోలు స్వాధీనం

నల్లగొండ క్రైం: పట్టణంలో ఇటీవల చోరీకి గురైన ఓ ఆటో కోసం పోలీసులు గాలిస్తుండగా వివిధ జిల్లాల్లో చోరీకి గురైన ఆరు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు.. నల్లగొండ పట్టణంలోని మీర్‌బాగ్ కాలనీలో నెల రోజుల క్రితం ఇంటి ముందు పార్కింగ్ చేసిన ఆటోను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసిన విచారణ చేపట్టారు. ఈ క్రమంలో చౌటుప్పల్, సూర్యాపేట, మిర్యాలగూడ, హైదరాబాద్‌లో మరో ఆరు ఆటోలను పోలీసులను స్వాధీనం చేసున్నారు. దొంగిలించిన ఆటోలను దొంగలు తక్కువ ధరకు అమ్మినట్లు పోలీసులు తెలిపారు.